BHARATH SAMACHAR DIGITAL

28, మార్చి 2026, శనివారం

భారత్ సమాచార్

పెళ్లి క్యాన్సిల్ కావడంతో యువకుడి ఆత్మహత్య



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: నిశ్చయమైన పెళ్లి రద్దు కావడంతో మనస్తాపానికి గురైన ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన వెల్దుర్తి మండలం ఎదులపల్లిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దాసరి విజయ్ కుమార్ (24)కు బంధువుల అమ్మాయితో వివాహం నిశ్చయమై, ఏప్రిల్ 10న పెళ్లి జరగాల్సి ఉంది. అయితే అనివార్య కారణాలతో పెళ్లి రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. దీంతో గురువారం తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు సేవించాడు.

కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. చేతికి అందిన కొడుకు కళ్ల ముందే విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు శ్రీహరి, సుగుణ కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనతో ఎదులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

© 2026 Bharath Samachar